Registered No. HSE-49/2016

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PUBLISHED BY AUTHORITY

PART I EXTRAORDINARY

**No.90** AMARAVATI, THURSDAY, FEBRUARY 18, 2021 **G.733**

# NOTIFICATIONS BY GOVERNMENT

--x--

## CONSUMER AFFAIRS, FOOD AND CIVIL SUPPLIES DEPARTMENT (CS-I)

AMENDMENTS TO THE ANDHRA PRADESH STATE TARGETED PUBLIC DISTRIBUTION SYSTEM (CONTROL) ORDER, 2018 - DISTRIBUTION OF RICE AND OTHER COMMODITIES UNDER TARGETED PUBLIC DISTRIBUTION SYSTEM THROUGH MOBILE DISPENSING UNITS.

***[G.O.Ms.No.2, Consumer Affairs, Food And Civl Supplies (CS-I), 22nd January, 2021.]***

**NOTIFICATION**

In exercise of the powers conferred by section 3 read with section 5 of the Essential Commodities Act,1955 (Central Act 10 of 1955), read with G.S.R.No.213(E), dated 20th March,2015, Ministry of Consumer Affairs, Food and Public Distribution, Department of Food and Public Distribution, New Delhi, the Governor of Andhra Pradesh hereby makes the following amendments to the Andhra Pradesh State Targeted Public Distribution System (Control) Order,2018, issued in G.O.Ms.No.15, CA, F & CS (CS.I)Dept, dated 01.08.2018 and as subsequently amended from time to time.

**AMENDMENTS**

In the said Order;

**(I) In Clause 2:**

(i). After sub-clause (mm), the following shall be inserted, namely;

(nn) "Mobile Dispensing Unit" means a custom built four wheel mini truck specially designed for distribution of scheduled commodities at the doorstep of ration card holders under Targeted Public Distribution System.

(oo) “Mobile Dispensing Unit Operator” means the Driver-cum-Owner of Mobile Dispensing Unit engaged exclusively by the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for distribution of scheduled commodities from fair price shops to the doorstep of ration card holders under Targeted Public Distribution System.

(ii). sub-clause (nn) shall be read as (pp)

(iii). In sub-clause (ff), after the words, “Ration Card means”, the words “Rice Card or” shall be added.

**(II) In Clause 7:**

(i) In sub-clause (1), after the words “Public Institutions, Girijan Cooperative Societies” the words “and Mobile Dispensing Unit Operator” shall be inserted.

(ii) Before the proviso to sub-clause (1) the following shall be inserted, namely :

"The authorized Mobile Dispensing Unit Operator shall distribute scheduled commodities from fair price shops to the door step of ration cardholders."

**(III) In Clause 8:**

(i). After sub-clause (2), the following proviso shall be added namely:

Provided that security deposit shall not be required to be paid by Mobile Dispensing Unit Operator as he /she is engaged exclusively by the Andhra Pradesh State Civil Supplies Corporation Limited on separate terms and conditions for the purpose of distribution of scheduled commodities from fair price shops to the door step of the ration cardholders.

(ii). In sub-clause (4), after the proviso, the following provision shall be added namely,:

"(2) Provided further that the appointing authority shall dispose the disciplinary case filed against the fair price shop dealers as early as possible, preferably within a period of three (3) months from the date of filing, keeping in view of the convenience of the cardholders and for smooth functioning of Targeted Public Distribution System”.

(iii). For sub-clause (5), the following shall be substituted namely;

"(5) The appointing/ disciplinary authority shall make alternate arrangement for distribution of commodities to the cardholders through portability facility online keeping the convenience of the card holders with wide publicity among the card holders to know the facility to get ration at any nearby shop.

If any fair price shop falls vacant either temporarily or permanently for any reason, the appointing authority shall make immediate alternate arrangement for distribution of scheduled commodities through either Grama Sachivalayam or Ward Sachivalayam or any suitable Self Help Group within the area of the fair price shop to run the fair price shop up to a period of three months or till the vacancy is filled up on permanent basis, whichever is earlier, as per rules”.

**(IV) In Clause 20:**

In sub-clause (i), after the para, the following shall be inserted namely:

The Inspecting authorities as and when found misuse /diversion of scheduled Commodities meant for Targeted Public Distribution System or other schemes, shall report to the authorization issuing authority for initiation of disciplinary action against the Mobile Dispensing Unit Operator and the stocks available in the Mobile Dispensing Unit shall be handed over to the Fair Price Shop dealer concerned for distribution under Targeted Public Distribution System.

Pending enquiry of the disciplinary case, by ordering interim suspension of the authorization issued, the authorization issuing authority shall ensure that scheduled commodities should be distributed as per schedule.

The authorization issuing authority shall report to the District Collector to take action against Mobile Dispensing Unit operator.

**(V) In Clause 21:**

In clause 21, for sub–clause (e) the following shall be inserted namely:

"(e) If any Mobile Dispensing Unit Operator diverts Public Distribution System stocks either wholly or partly, the Mobile Dispensing Unit operator, after being given an opportunity to give written explanation, shall be liable for suspension / cancellation of authorization or penalty up to ten (10) times the difference between the market rate and Targeted Public Distribution System rate of the commodity thus diverted or both".

**KONA SASIDHAR,**
*Ex-Officio Secretary to Government.*

## వినియోగదారు వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ

(సి.ఎస్.I)

ప్రభుత్వ సేవలు - 2018, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తరువు - సంచార పంపిణీ యూనిట్ల ద్వారా లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద బియ్యం మరియు ఇతర సరుకుల పంపిణీ - సవరణలు - ఉత్తరువులు.

*(జి.ఓ.ఎంఎస్.నెం.2, వినియోగదారు వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల (సి.ఎస్.I) జనవరి నెల 22వ తేది, 2021.)*

**ప్రకటన**

కొత్త ఢిల్లీలోని వినియోగదారు వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ మరియు ఆహార, ప్రజా పంపిణీ శాఖ 2015, మార్చి 20వ తేదీగల జి.ఎస్.ఆర్.నెం.213 (ఇ) తోపాటు 1955, నిత్యావసర సరుకుల చట్టం (1955లో 10వ కేంద్ర చట్టం) లోని 5వ విభాగంతోపాటు 3వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని, 01-08-2018 తేదీగల, సిఏ, ఎఫ్ & సిఎస్ (సిఎస్-I) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.15లో జారీ చేసిన మరియు ఎప్పటికప్పుడు తదనుసారంగా సవరించిన, 2018, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తరువుకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు ఇందుమూలంగా క్రింది సవరణలను చేస్తున్నారు.

**సవరణలు**

**సదరు ఉత్తరువులో**

**I. 2వ ఖండంలో :-**

(i) ఉప-ఖండం (ఎంఎం) తర్వాత, క్రింది వాటిని చేర్చాలి, అవేవంటే;

(ఎన్ఎన్) "సంచార పంపిణీ యూనిట్" అంటే "లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద రేషను కార్డుదారుల ఇంటి ముంగిటకు అనుసూచిత సరుకుల పంపిణీ కోసం ప్రత్యేకంగా డిజైను చేసి నిర్దిష్ట ఖాతాదారుల కోసం తయారు చేసిన నాలుగు చక్రాల మిని ట్రక్కు" అని అర్థం.

(ఓఓ) "సంచార పంపిణీ యూనిట్ నిర్వాహకుడు" అంటే "లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద చౌక ధరల దుకాణాల నుండి రేషన్ కార్డుదారుల ఇంటి ముంగిటకు అనుసూచిత సరుకులను పంపిణీ చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ప్రత్యేకంగా నియమించిన సంచార పంపిణీ యూనిట్ యొక్క డ్రైవర్-కం-ఓనర్" అని అర్థం.

(ii) ఉప-ఖండం (ఎన్ఎన్)ను (పిపి)గా చదవాలి

(iii) ఉప-ఖండం (ఎఫ్ఎఫ్) లో "రేషను కార్డు అంటే" అనే పదాల తర్వాత "బియ్యం కార్డు లేదా" అనే పదాలను చేర్చాలి.

**II. 7వ ఖండంలో :**

(i) (1)వ ఉప-ఖండంలో, "ప్రభుత్వ సంస్థలు, గిరిజన సహకార సంస్థలు" అనే పదాల తర్వాత "మరియు సంచార పంపిణీ యూనిట్ నిర్వాహకుడు" అనే పదాలను చేర్చాలి.

(ii) (1)వ ఉప-ఖండానికి గల మినహాయింపు నిబంధన ముందు ఈ క్రింది వాటిని చేర్చాలి. అవేవంటే ;

"అధీకృత సంచార పంపిణీ యూనిట్ నిర్వాహకుడు చౌకధరల దుకాణాల నుండి రేషను కార్డుదారుల ఇంటి ముంగిటకు అనుసూచిత సరుకులను పంపిణీ చేయాలి."

**III. 8వ ఖండంలో :**

(i) (2) ఉప-ఖండం తర్వాత, ఈ క్రింది మినహాయింపు నిబంధనను చేర్చాలి, అదేదంటే ;

అయితే, చౌక ధరల దుకాణాల నుండి రేషనుకార్డుదారుల ఇంటి ముంగిటకు అనుసూచిత సరుకులను పంపిణీ చేసే నిమిత్తం ప్రత్యేక నియమ, నిబంధనలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ప్రత్యేకంగా ఆయన / ఆమెను నియమించుకున్నందున సంచార పంపిణీ యూనిట్ నిర్వాహకుడు సెక్యూరిటీ డిపాజిట్‌ను చెల్లించాల్సిన అవసరం లేదు.

(ii) ఉప-ఖండం (4)లో, మినహాయింపు నిబంధన తరువాత, క్రింది నిబంధనను చేర్చాలి : అదేదంటే;

"(2) అంతేకాక, నియామక అధికారి చౌక ధరల దుకాణ డీలర్లపై దాఖలు చేసిన క్రమశిక్షణా కేసును వీలైనంత త్వరగా పరిష్కరించాలి. కార్డుదారుల సౌకర్యార్థం మరియు లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా పనిచేయడాన్ని దృష్టిలో ఉంచుకుంటూ ముఖ్యంగా దాఖలు చేసిన తేదీ నుండి మూడు (3) నెలలలోపుగా పరిష్కరించాలి."

(iii) ఉప-ఖండం (5) కుగాను, క్రింది వాటిని చేర్చాలి. అదేదంటే;

"(5) నియామక / క్రమశిక్షణాధికారి ఏదేని దగ్గరలో ఉన్న దుకాణం వద్ద రేషన్ తీసుకోవడానికి గల సౌకర్యాన్ని కార్డుదారులు తెలుసుకోగలిగేలా విస్తృత ప్రచారం చేయడంతోపాటు కార్డుదారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటూ పోర్టబిలిటీ సౌకర్యం ఆన్‌లైన్ ద్వారా కార్డుదారులకు సరుకులను పంపిణీ చేయడం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలి.

ఏదేని చౌక ధరల దుకాణం, ఏ కారణంగానైనా తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఖాళీగా ఉన్నట్లయితే, నియమావళిననుసరించి, మూడు నెలల కాలానికి లేదా శాశ్వత ప్రాతిపదికపై ఖాళీని భర్తీ చేసేంత వరకు, ఏది ముందైతే అంతవరకు, చౌక ధరల దుకాణాన్ని నిర్వహించడానికి చౌక ధరల దుకాణం ఉన్న ప్రాంతంలో గల గ్రామ సచివాలయం ద్వారాగానీ లేదా వార్డు సచివాలయం ద్వారాగానీ లేదా ఏదేని స్వయం సహాయక బృందం ద్వారాగానీ అనుసూచిత సరుకుల పంపిణీకి నియామక అధికారి సత్వరమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి."

(iv) 20వ ఖండంలో :

ఉప-ఖండం (1)లో, పేరా తరువాత క్రింది వాటిని చేర్చాలి. అదేదంటే;

లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ లేదా ఇతర పథకాల కొరకు ఉద్దేశించిన అనుసూచిత సరుకుల దుర్వినియోగం / మళ్ళింపును తనిఖీ అధికారులు కనుగొనినపుడు సంచార పంపిణీ యూనిట్ నిర్వాహకునిపై క్రమశిక్షణా చర్యలను ప్రారంభించడం కోసం ఆథరైజేషన్ జారీ చేసే అధికారికి నివేదించాలి మరియు సంచార పంపిణీ యూనిట్‌లో లభ్యంగా ఉన్న సరుకులను లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద పంపిణీ కొరకు సంబంధిత చౌక ధరల దుకాణ డీలరుకు అప్పగించాలి.

క్రమశిక్షణా కేసు విచారణ పెండింగులో ఉండగా, జారీ చేసిన ఆథరైజేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేయమని ఆదేశించడం ద్వారా ఆథరైజేషన్‌ను జారీ చేసే అధికారి షెడ్యూల్ ప్రకారం అనుసూచిత సరుకులను పంపిణీ చేసేటట్లు చూడాలి.

ఆథరైజేషన్‌ను జారీచేసే అధికారి సంచార పంపిణీ యూనిట్ నిర్వాహకునిపై చర్య తీసుకునేందుకు, జిల్లా కలెక్టర్‌కు నివేదించాలి.

(v) 21వ ఖండంలో :

21వ ఖండంలో, (ఇ) ఉప-ఖండం కోసం క్రింది వాటిని చేర్చాలి. అదేదంటే;

"(ఇ) ఏదేని సంచార పంపిణీ యూనిట్ నిర్వాహకుడు, ప్రజా పంపణీ వ్యవస్థ సరుకులను పూర్తిగా లేదా పాక్షికంగా మళ్ళించినట్లయితే, సంచార పంపిణీ యూనిట్ నిర్వాహకునికి వ్రాతపూర్వక వివరణ ఇవ్వడానికి అవకాశాన్ని ఇచ్చిన తరువాత, ఆథరైజేషన్ సస్పెన్షన్ / రద్దు చేయడం లేదా ఆ విధంగా మళ్ళించిన సరుకు యొక్క మార్కెట్ రేటు మరియు లక్షిత పంపిణీ వ్యవస్థ రేటు మధ్య గల వ్యత్యాసానికి **10** రెట్ల వరకు జరిమానా విధింపుకు లేదా రెండింటికి అర్హులవుతారు."

**కోన శశిధర్,**

*పదవిరీత్యా ప్రభుత్వ కార్యదర్శి.*

Published and Uploaded by the Commissioner of Printing, Government of Andhra Pradesh at Government Regional Press, Vijayawada, www.apegazette.cgg.gov.in